# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 14-09-2024 | సంపుటి : 06 | సంచిక : 356 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## తుంగభద్ర డ్యామ్‌కు కొనసాగుతున్న వరద

కర్నూలు,సెప్టెంబర్13 కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువన వర్షాలు తగ్గుతుండటంతో జలాశయానికి శుక్రవారం 24,671 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో అడుగులకు గాను 101.38 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు. జలాశయం నుంచి వివిధ కాల్వలకు, నదికి కలిపి 24,228 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# వరద బాధితులకు అండగా ప్రభుత్వం

**ప్రతి బాధితుడికి సాయం అందేలా చర్యలు**
**ఎన్యుమరేషన్ పై మంత్రులు, అధికారులతో సమీక్ష**
**జాబితా రూపొందించాలని సిఎం చంద్రబాబు ఆదేశం**





అమరావతి,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ పక్రియపై సిఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి.....ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని...నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని..పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సిఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే....17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సిఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు..మొదటి ఎ÷-లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఎ÷-లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ పక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ. 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకు 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సిఎంకు వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

## వేగవంతంగా అమలుచేయండి:సిఎస్



అమరావతి,సెప్టెంబర్13( రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద ఆర్థికేతర మరియు స్వల్ప కాలంలో పరిష్కరించ గలిగిన అంశాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెంటనే ఆయాశాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో వైద్య,ఆరోగ్య,హోం, జిఏడి,న్యాయ,దేవాదా య ధర్మాదాయ,ప్రణాళిక, ఎక్సైజ్,జల వనరులు,మైన్స్ అండ్ జియాలజీ,ఇంధన, వ్యవసాయ, సహకార,పశుసంవర్థక, మత్స్య,గ్రామ ,వార్డు సచివాలయ, సాంఘిక, బిసి,మైనార్టీ,ఇబిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు,ముఖ్యంగా 100 రోజుల్లో పరిష్కరించ గలిగే ఆర్థికేతర పరమైన అంశాలకు సంబంధించి సమీక్షించారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న మరియు ఆర్థికేతర అంశాలకు చెందిన వివిధ ప్రజా సమస్యలు లేదా ఇతర అంశాలను 100 రోజుల్లోగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.అనంతరం శాఖల వారీగా 100 రోజుల్లో పరిష్కరించ దగ్గ ప్రాధాన్యతాంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశిచారు.ఈసమావేశానికి వర్చువల్ గా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి.కృష్ణ బాబు,హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్య నారాయణ పాల్గొన్నారు.అదే విధంగా సమావేశంలో దేవాదాయశాఖ కార్యదర్శి ఎస్.సత్య నారాయణ,న్యాయ శాఖ కార్యదర్శి సునీత,జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు,ఇంకా ప్రణాళిక,ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు.. ట్యాంక్ బండ్?పై అనుమతి లేదు:సీపీ



హైదరాబాద్: నగరంలో గణేష్ నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సిపి సివి ఆనంద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండపం నిర్వాహకులు పోలీసులకు సహకరిస్తున్నాని చెప్పారు. వినాయకుడి నిమజ్జనాల నేపథ్యంలో సిటీ పరిధిలో 15 వేలు.. ఇతర జిల్లాల నుంచి మరో 3 వేల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ట్యాంక్ బండ్ పై నిమజ్జనానికి అనుమతి లేదని సిపి స్పష్టం చేశారు.ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డులో గణేష్ నిమర్జనం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు.కాగా.. నిమజ్జనం నేపథ్యంలో నగరంలోని గణనాథులు ట్యాంక్ బండ్ వైపు కదులుతాయి.దీంతో గణేష్ శోభయాత్రలు చూసేందుకు పెద్ద ఎత్తున నగర వాసులు అక్కడి చేరుకుంటారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## కేజ్రీవాల్‌కు బెయిల్

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ లభించింది. ఈ స్కామ్‌లో సిబిఐ కేసులో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసింది. అరెస్టు చట్టబద్ధత కాదా అనే విషయంలో జోక్యం చేసుకోబోమని ధర్మాసనం తెలిపింది. సుదీర్ఘ జైలు శిక్ష స్వేచ్ఛను హరించడమే అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి వ్యాఖ్యలు చేయవద్దని సిఎం కేజ్రీవాల్‌కు షరతు విధించింది. పది లక్షల రూపాయల బాండ్లు, నేత, సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, ఎంఎల్ సి కవితకు బెయిల్ లభించిన విషయం తెలిసిందే.

# మోదీ వారందరికీ పెద్ద కొడుకయ్యారు.. ఆయుష్మాన్ భారత్‌పై కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ: దేశంలో ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దేశంలో 70 ఏళ్లు పైబడిన వారందరినీ ఆయు ష్మాన్ భారత్ పరిధిలోకి తీసుకొస్తు న్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు నిండిన వారంతా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది.కేంద్ర ప్రభుత్వంత తీసుకున్న ఈ తాజా నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ఈ నిర్ణయంతో 70 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఆయన పెద్ద కొడుకుగా మారారని తెలిపారు. ఈ పథకంలో భాగంగా వచ్చే రెండేళ్లలో (2024-25, 2025-26) కేంద్ర ప్రభుత్వం రూ. 3437 కోట్లు ఖర్చు చేయనుందని చెప్పుకొచ్చారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 70 ఏళ్లు నిండిన 6 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని, కేవలం పేద వారికి మాత్రమే కాకుండా మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లో ఉన్న వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయనున్నామని చెప్పుకొచ్చారు.ఇక కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో తెలంగాణలో 10 లక్షల మంది వృద్ధులకు లబ్ధి చేకూరనుందని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త పథకంలో భాగంగా ంః ఖఓఏంజ కింద 70 ఏళ్లు పైబడిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేకంగా రూపొందించిన కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇక వృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం.. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 90 శాతం తగ్గింపు ధరతో నిత్యవసర వస్తువులు, ఉచితంగా 5 కిలోల ఆహార ధాన్యాలను అందిస్తోందని చెప్పుకొచ్చారు.ఇదిలా ఉంటే దేశంలో పేదల ప్రజలకు వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం 2018 సెప్టెంబర్‌లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో చేరిన వారికి ఆయుష్మాన్ కార్డును అందిస్తారు. రూ. 5 లక్షల వరకు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా 2011 సోషియో ఎకనామిక్ క్యాస్ట్ (ాఇఅఅ) ప్రకారం అర్హులైన పేదలకు ఈ పథకం వర్తింపజేశారు. అయితే తాజాగా 70 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఈ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో 8మంది మృతి
## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు




చిత్తూరు,సెప్టెంబర్13(ఆర్ఎన్ఎ): చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంగారుపాళ్యం మండలం మొగలి కనుమరహదారిలో బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది. కనుమ రహదారిలో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపు తప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్లింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ తో పాటు ఎనిమిది మంది మృత్యవాత పడ్డారు. మరో 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మొగలి కనుమదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం.. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.


# సంపాదకీయం

శనివారం 14-09-2024

## ఆర్థికంగా రాణిస్తున్న భారత్

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధం చాలా దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. కానీ భారత్ మాత్రం ఈ విపత్కర పరిస్థితుల్లోనూ మెరుగ్గా రాణించింది. పలు దేశాలకు అండగా నిలుస్తూ.. ఆర్థికంగా స్థిరంగా కొనసాగుతోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత్.. స్థిరంగా ఉండేందుకు ప్రధాన కారణం దౌత్యపరమైన అవగాహన. యూరోపియన్ దేశాలకు రష్యా చమురు సరఫరాను నిలిపివేసిన తర్వాత.. ఇతర వనరులను వెతికే పనిలో పడ్డారు. దీని కారణంగా ప్రపంచ మార్కెట్‌లో చమురు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అలాగే చమురు ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీని ప్రభావం భారత్‌పై కూడా ప్రత్యక్షంగా పడింది. ద్రవ్యోల్బణం, దిగుమతుల సంక్షోభం ఏర్పడింది. దీనికి కారణంగా భారత్ తన చమురు సరఫరాలో 80 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దౌత్యం ద్వారా ఈ విపత్కర పరిస్థితుల్లో నిలదొక్కుకుంది. పాశ్చాత్య దేశాలతో తమ బంధాన్ని సమతుల్యం చేస్తూ భారతదేశం చమురును దిగుమతి చేయడం ప్రారంభించింది. ఫలితంగా ప్రపంచ సంక్షోభం ఉన్నప్పటికీ దేశ ప్రభుత్వం స్థిరంగా ఉంది. రష్యాపై వివిధ దేశాల నుంచి అనేక ఆంక్షలు ఉన్నప్పటికీ, భారతదేశం చౌకగా చమురును కొనుగోలు చేస్తూ వస్తోంది. ఇది భారతదేశ ఆర్థిక కోణాన్ని మరింతగా పెంచింది. దీని వల్ల దేశీయ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చమురు ధరలపై ప్రధానంగా ప్రభావం చూపింది. దీని కారణంగా చమురు ధరల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. ఈ పరిస్థితి భారతదేశానికి పెద్ద సవాలుగా మారింది. కానీ రష్యా నుంచి తక్కువ ధరకు చమురును కొనుగోలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఈ విపత్కర పరిస్థితిని అదుపులో ఉంచింది. దీని వల్లే దేశంలో చమురు ధరలు కంట్రోల్‌లో ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు బ్రెక్సిట్, కరోనావైరస్, దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య కలహాలు సవాళ్లుగా కనిపిస్తున్నప్పటికీ, రానున్న దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అంచనా. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా వృద్ధి రేటుని 26 శాతంగా అంచనా వేసినప్పటికీ, 2050 నాటికి ప్రపంచ మార్కెట్ ప్రస్తుతం ఉన్న స్థాయి కన్నా రెట్టింపు కావచ్చు. ఈ ఎదుగుదలతో పాటు ప్రపంచంలో అనేక మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. భవిష్యత్ ఎలా ఉంటుందనే విషయాన్ని కచ్చితంగా చెప్పలేకపోయినప్పటికీ, అత్యధిక మంది ఆర్థిక వేత్తలు మాత్రం నేడు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లే రేపటి ఆర్థిక సూపర్ పవర్లనే విషయాన్ని ఏకాభిప్రాయంతో చెబుతున్నారు. ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ (పీడబ్ల్యూసీ) అంతర్జాతీయ సంస్థ విడుదల చేసిన 'ది వరల్డ్ ఇన్ 2050' నివేదిక ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న జాబితాలో ఉన్న 7 దేశాలలో 6 దేశాలు ఇంకో 30 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతాయని పేర్కొంది. అమెరికా (రెండవ స్థానం నుంచి 3వ స్థానానికి), జపాన్ (4 నుంచి 8వ స్థానానికి) జర్మనీ (5 నుంచి 9 వ స్థానానికి) పడిపోతాయని వ్యాఖ్యానించింది. వియత్నాం, ఫిలిప్పీన్స్, నైజీరియా లాంటి ఆర్థిక వ్యవస్థలు కూడా మరో 30 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందుతాయని ఈ నివేదిక చెప్పింది. అభివృద్ధి పథంలో ఉన్న దేశాలలో గణనీయంగా చోటు చేసుకుంటున్న మార్పులని అక్కడి ప్రజలు స్వీకరిస్తున్న విధానం, , ఆ దేశాల్లో నివసించడం వలన ఉండే లాభాలు, ఎదురవుతున్న సవాళ్లను అర్థం చేసుకునేందుకు బీబీసీ ఐదు దేశాల పౌరులతో మాట్లాడింది. పర్చేసింగ్ పవర్ పారిటీ (పిపిపి) అనే అంతర్జాతీయ సంస్థ అంచనా వేసిన స్థూల జాతీయ ఉత్పత్తి ప్రకారం, చైనా ఇప్పటికే ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా పరిణమించింది. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఎదిగినప్పటికీ, ఈ ఎదుగుదల కేవలం శిఖరానికి ఒక అంచులాంటిదేనని, భవిష్యత్లో ఇది మరింత అభివృద్ధి చెందుతుందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. చైనాలో నివసిస్తున్న వారి కళ్ళ ముందే అతి పెద్ద ఆర్థిక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. "గత కొన్నేళ్లుగా నేను నివసిస్తున్న షిజో ఇండస్ట్రియల్ పార్క్ షాపింగ్ మాల్స్, పార్కులు , రెస్టారంట్లు , ట్రాఫిక్ తో నిండిపోయింది. ఇక్కడికి నేను 15 ఏళ్ల క్రితం వచ్చినప్పుడు ఇక్కడ అంతా వ్యవసాయ భూమి ఉండేది ", అని వన్ మినిట్ చైనీస్ బుక్స్ అనే పుస్తకం రాసిన రోవాన్ కోల్ చెప్పారు. "ఇది చైనా లో ప్రతి రోజు జరుగుతున్న కథే. దేశం అంతా శరవేగంగా మారిపోతోంది". ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలలో రెండవ స్థానంలో ఉన్న భారత దేశం మరో మూడు దశాబ్దాల్లో ఏటా సగటున 5 శాతం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదలతో గణనీయంగా ఆర్థిక అభివృద్ధి సాధించనుందని నివేదిక పేర్కొంది. 2050 కల్లా భారతదేశం, అమెరికాను అధిగమించి ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో 15 శాతం వాటాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో రెండవ స్థానంలో నిలుస్తుందని అంచనా వేసింది. ఈ అభివృద్ధి ఫలాలు ఇప్పటికే ప్రజలకు చేరడం ప్రారంభమైంది. "20వ శతాబ్దం చివర నుంచి 21వ శతాబ్దం ఆరంభం వరకు నా కళ్ళ ముందు దేశ స్వరూపం మారిపోవడం చూస్తున్నాను" అని టాక్ ట్రావెల్ యాప్ నిర్వాహకుడు సౌరభ్ జిందాల్ అన్నారు. ఆర్థిక రంగంలో చోటు చేసుకున్న మార్పులు ప్రజల జీవన విధానంలో, నగర జీవితంలో, దేశ పౌరుల నడవడిక, అలవాట్లలో అనేక మార్పులు తెచ్చాయని ఆయన వివరించారు. విమాన ప్రయాణాలు చాలా మందికి అందుబాటులోకి రావడమే కాకుండా, చాలామంది ఖరీదైన , విలాసవంతమైన భవనాలలో నివసిస్తున్నారని అన్నారు. అలాగే పలు రాయితీల ద్వారా వినియోగదారులపై ద్రవ్యోల్బణం భారాన్ని తగ్గించింది మోదీ సర్కార్. ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఉన్నప్పటికీ.. ప్రధాని మోదీ ఏకాభిప్రాయం.. భారతదేశ ఖ్యాతిని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడటంలో దోహదపడింది. చమురు సరఫరా, ధరల నియంత్రణను అదుపులో ఉంచడం, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంలో ప్రభుత్వం అద్భుత విజయం సాధించిందనే చెప్పాలి

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాబితాలో శ్రీశైల దేవస్థానానికి స్థానం...




విభారె న్యూస్ సెప్టెంబర్ 13 శ్రీశైలం....లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాబితాలో శ్రీశైల దేవస్థానానికి స్థానం కల్పించబడింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంస్థ దక్షిణభారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజర్ సంబంధిత ధృవీకరణ పత్రాన్ని దేవస్థానానికి అందజేశారు. ఈ ధృవీకరణపత్ర కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి విశిష్ట అతిథిగా విచ్చేశారు. కాగా శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, ప్రధానాలయ విస్తీర్ణం, ప్రధానాలయం చుట్టు గల అరుదైన శిల్పప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు మొదలైన అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. పరిపాలనా కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ ధృవీకరణపత్ర అందజేత కార్యక్రమములో ముందుగా జ్యోతిప్రజ్వలన చేయబడింది. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలక్షేత్రానికి చోటు లభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతల కారణంగా లండన్ వరల్డ్ రికార్డ్స్ జాబితాలో ఆ సంస్థవారు శ్రీశైలాన్ని చేర్చినట్లుగా తెలుస్తోందన్నారు. అంతకు ముందు కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ప్రారంభ ప్రసంగం చేస్తూ శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షేత్రం భూమండలానికి నాభి స్థానంగా పేరొందిందన్నారు. అదేవిధంగా శ్రీశైలక్షేత్రంలో పుణ్య తీర్థాలు, సహజ జలధారలు మొదలైనవన్నీ క్షేత్ర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్షిణభారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డా. ఉల్లాజి ఇలియాజన్ మాట్లాడుతూ క్షేత్ర విశేషాలు, క్షేత్రంతో ముడిపడివున్న అరుదైన అంశాలు మొదలైనవాటి కారణంగా శ్రీశైలాలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. కార్యక్రమములో పలువురు దేవస్థానం యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు, మంత్రాలయం శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం....



విభారె న్యూస్ సెప్టెంబర్ 13 మిగనూరు.. స్థానిక ఎమ్మిగనూరు లోని కుర్ని కళ్యాణ మండపంలో శక్తి కేంద్ర ఇన్చార్జిల ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు కనిగిరి నీలకంఠ జిల్లా సభ్యత్వ శాఖ తోగట నరసింహులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ప్రతి బూతులో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో పార్టీ సభ్యత్వ నమోదు చేపించాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి ,ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, రాయలసీమ జోనల్ సభ్యత ప్రముఖ సావిత్రి మేడం, జిల్లా ప్రముఖ మురళి నాయుడు, మంత్రాలయం కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో రెండు అసెంబ్లీల నుండి శక్తి కేంద్ర ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గణష్ నిమజ్జనం ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి... - జిల్లా ఎస్పీ.

విభారె న్యూస్ సెప్టెంబర్ 13 కర్నూలు జిల్లా ప్రతినిధి..? 1,689 మంది పోలీసులతో భారీ బందోబస్తు. కర్నూలులో సెప్టెంబర్ 15 తేదిన గణేష్ నిమజ్జనం కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు. సంప్రదాయరీతిలో గణేష్ ఉత్సవం ఉండాలి. గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు. సెప్టెంబర్ 15 (ఆదివారం) గణేష్ నిమజ్జన ఉత్సవం సంధర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భారీ బందోబస్తు చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతవరణంలో శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బందోబస్తు వివరాలను వెల్లడించారు. అడిషనల్ ఎస్పీ ఒకరు, 11 మంది డిఎస్పీలు, 58 మంది సిఐలు/ ఆర్ ఐలు, 133 మంది ఎస్సైలు / ఆర్ ఎస్సైలు, 346 మంది ఎఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, 642 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 34 మంది మహిళా పోలీసులు, 464 మంది హోంగార్డులు, 6 సెక్షన్ల ఎర్ సిబ్బంది ,15 స్పెషల్ పార్టీ బృందాలు, కర్నూలు జిల్లాతో పాటు అన్నమయ్య, కడప, నంద్యాల జిల్లాల నుండి మొత్తం 1,689 మంది పోలీసులను భారీ సంఖ్యలో మోహరింపజేశాము. నిబంధనలకు ఎవరు విరుద్ధంగా ప్రవర్తించినా, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు, నిమజ్జనం కార్యక్రమం అంతా డ్రోన్, సిసికెమెరాలు, వీడియో కెమెరాలతో చిత్రికీరిస్తాం, అసాంఘిక శక్తులు, అల్లరి మూకలి ముందురోజే వాహనాలను, క్రేన్ లను సిద్ధంగా ఉంచుకోవాలి. చిన్న పిల్లలు నిమజ్జన ఊరేగింపు వాహనాలకు దూరంగా ఉండాలి. నిమజ్జన ఘాట్ల దగ్గరకు నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చే మహిళలు, వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలి. విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయములో ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహారించరాదు. ఆసుపత్రుల దగ్గర హోరేత్తించే డిజేలతో రోగులకు ఇబ్బందులు కలిగించరాదు. హోరెత్తించే లౌడ్ స్పీకర్లు, డిజేలతో అధిక శబ్దాలతో ఆకతాయిలు మద్యం సేవించి అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటాం. మతపెద్దలు, రాజకీయ పార్టీలు, శాంతి కమిటీ సభ్యులు, యువత, శాంతియుత వాతావారణంకు సహకరించాలని, మీడియా కూడా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అతిసార వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించండి

### ముందస్తు చర్యలు చేపట్టాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలు రీజినల్ జాయింట్ డైరెక్టర్ మూర్తి



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 13 విభారె న్యూస్ :- అతి సార వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ మూర్తి పేర్కొన్నారు శుక్రవారంఆళ్లగడ్డ పట్టణంలోని దొమ్మర కాలనీ సచివాలయం పరిధిలో డయేరియా వ్యాధి బారినపడి ముగ్గురు మరణించడంతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ పి వి వి ఎస్ మూర్తి ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి , తాసిల్దార్ జ్యోతి రత్నకుమారితో పాటు కలిసి శుక్రవారం పర్యటించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో..ఆళ్లగడ్డ మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు.

## ,ఎమ్మిగనూరు ఆర్టీసీ అభివృద్ధికి ఎమ్మెల్యే చొరవ...



విభారె న్యూస్ సెప్టెంబర్ 13 ఎమ్మిగనూరు...ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి విజయవాడలో ఉన్నత అధికారులతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యే తండ్రి, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఓ ఎస్ డి గా విధులు నిర్వహించి ప్రస్తుతం విజయవాడ సేఫ్టీ ఎక్స్పర్ట్ గా సేవలందిస్తున్న సురేశ్ కుమార్తో ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు.

## నాణ్యత ప్రమాణాలకు మారుపేరు అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్.

### హోల్ సేల్ ధరలకే అమ్మకం -: శ్రీనివాస వరప్రసాద్



విభారే న్యూస్. సెప్టెంబర్ 13కర్నూలు ప్రతినిధి : నాణ్యత ప్రమాణాలకు మారుపేరుగా గుర్తింపు పొందిన ఏకైక సంస్థ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్ అని నిర్వాహకులు శ్రీనివాస వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు- ఎమ్మిగనూరు రహదారిలో అత్యా ధునిక హంగులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సన్ ప్యూర్ మ్యాన్ ఫ్యాక్చర్ హార్దిక్ పటేల్, కంపెనీ ప్రతినిధి సునీల్, భాగస్వామి సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలోనే అతిపెద్ద ఎంటర్ప్రై జెస్ అయిన అయ్యప్ప ఒకట న్నారు. తమ సంస్థ గుజరాతి తయారీ ఉత్పత్తులు ప్రీమియం క్వాలిటీ ప్రత్యేక మన్నారు. తమ వద్ద బయటి వారి కంటే 10 నుండి 15 శాతం తగ్గింపు ధరలతో పాటు రూ లక్ష విలువైన సామాగ్రి కొనుగోలు చేసిన వారికి ఉచితంగా వాహన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని బిల్డర్స్. రియల్ ఎస్టేట్. కాంట్రాక్టర్స్ కు. హోల్ సేల్ ధరలకే బ్రాండెడ్ కంపెనీ వస్తువులు. అందించడం జరుగుతుందన్నారు అందమైన నిర్మాణాలకు అయ్యప్ప ఎంటర్ప్రై జెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఆరు రాష్ట్రాల్లో మద్య విధానంపై అధ్యయనం

గుంటూరు, సెప్టెంబర్ 13,ఏపీలో మందుబాబులకు గుడ్ న్యూస్. మరో పక్షం రోజుల్లో బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రానుంది. ఐదేళ్లుగా మందుబాబులు పడుతున్న బాధలకు చెక్ పడనుంది. అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. మంత్రులతో క్యాబినెట్ కమిటీని రూపొందించింది. ఆరు రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాన్ని ఈ కమిటీ అధ్యయనం చేసింది. మంచి మద్యం పాలసీని ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది. అందుబాటు ధరల్లో బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రానుంది. ఇది ఒక విధంగా మద్యం ప్రియులకు శుభవార్త.2019 ఎన్నికల్లో పూర్తిగా మద్యం నిషేధిస్తామని జగన్ హామీ ఇచ్చారు. పచ్చని కుటుంబాల్లో చిచ్చు రేపుతున్న మద్యం నిషేధాన్ని అమలు చేస్తానని చెప్పుకొచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. రాష్ట్ర ఆదాయం దృష్ట్యా ప్రతి ఏడాది మద్య నిషేధాన్ని అమలు చేసి ఎన్నికలకు వెళ్తానని చెప్పుకొచ్చారు. అదే సమయంలో ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపే వీలుగా పాలసీని మార్చారు. కానీ గత ఐదేళ్లుగా మద్య నిషేధం అన్నమాట మరిచిపోయారు. అటు నాణ్యమైన మద్యాన్ని అందించలేకపోయారు.గత ఐదేళ్ల కాలంలో దేశంలో ఎక్కడా చూడని,వినని మద్యం బ్రాండ్లు ఏపీలో కనిపించాయి. ధరలు కూడా ఆకాశాన్ని ఉంటాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో క్వార్టర్ మద్యం 110 రూపాయలు ఉండగా.. దానిని శత శాతానికి పెంచారు. అయితే మందుబాబులను మద్యానికి దూరం చేయడం కోసమే ధర పెంచినట్లు చెప్పుకొచ్చారు. కమిషన్ల కోసమే అడ్డగోలుగా కంపెనీలకు అనుమతులు ఇచ్చారని విపక్షాలు ఆరోపించినా పెద్దగా పట్టించుకోలేదు. కొత్త బ్రాండ్ల మద్యంతో ప్రజారోగ్యం క్షీణించినా ఖాతరు చేయలేదు. గత ఐదేళ్ల కాలంలో జే బ్రాండ్ మద్యం తాగి వేలాదిమంది చనిపోయారని విపక్షాలు ఆరోపించాయి. ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మద్యం పాలసీని మార్చింది. అక్టోబర్ 1 నుంచి అమలు చేయనుంది. ప్రభుత్వమే నేరుగా దుకాణాలను నడుపుతుందా? లేకుంటే మళ్లీ లాటరీ సిస్టం తెస్తుందా? అన్నది తెలియాలి. ఐదేళ్లుగా మద్యం ప్రభావం మందుబాబులపై పడింది. అనుకున్న స్థాయిలో బ్రాండ్లు లభించక పొరుగు రాష్ట్రాల మద్యంపై ఎక్కువ మంది ఆధారపడ్డారు.అదే సమయంలో నాటుసారా తో పాటు గంజాయి వినియోగం కూడా పెరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి దందా బయటపడుతోంది. కొత్త మద్యం పాలసీతో చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## సవాళ్లు... సమస్యలు

### 90 రోజుల పాలనపై అంచనాలు

విజయవాడ, సెప్టెంబర్ 13, కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టి.. 90 రోజులు పూర్తయ్యాయి. సాధారణంగా.. తొలి వంద రోజులు ప్రశాంతంగా జరిగిపోవాలనిఏ ప్రభుత్వమైనా కొరుకుంటుంది. ఫీల్‌గుడ్ భావన లభించాలనే ఆశిస్తుంది.వచ్చిన తొలి రోజుల్లోనే ప్రభుత్వం ఏదైనా చేయడం ద్వారా ప్రజల దగ్గర మార్కులు కొట్టే యాలని చూస్తుంది.తద్వారా.. తర్వాత పాలన ఎలా ఉన్నా.. తొలి 100 రోజుల పాలనను చివరి వరకు చెప్పుకొనేందుకు ప్రయత్నిస్తుంది.కానీ, చిత్రంగా గతంలో వైసీపీ సర్కారుకు.. 200 రోజుల తర్వాత.. కరోనా రూపంలో భారీ విపత్తు ఎదురొచ్చిం ది. అప్పటి వరకు సచివాలయాల ఏర్పాటు, వలంటీర్ల నియామకం.. వంటి కార్యక్రమాలతో ఉన్న సర్కారు కు కరోనా రూపంలో వచ్చిన పెద్ద విపత్తు అగ్ని పరీక్షగా మారింది.ఇది ఒకరోజు రెండు రోజుల కాదు.. ఏకం గా ఏడాదిన్నర పాటు ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. దీని నుంచి కోలుకునేలోగానే.. వరదలు.. ఎల్జీ పాలిమర్స్ ఘటన వంటివి ఇబ్బంది పెట్టాయి.ఇక, ఇప్పుడు కూటమి సర్కారుకు కూడా ఇదే తరహా ఇబ్బందులు చుట్టుముట్టాయి. ఆది నుంచి కూడా.. సర్కారుకు ఇబ్బందులు తప్పలేదు. అనకాపల్లి ఫార్మా కంపెనీలో తలెత్తిన విపత్తు పదిమందికి పైగా ప్రాణాలు తీసింది. మరోవైపు.. వైసీపీ వర్సెస్‌టీడీపీ కుమ్ములాటతో పదుల సంఖ్యలో నాయకులు చనిపోయారు. ఈ సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలోనే విజయవాడకు వరద వచ్చింది. ఇది పది రోజులుగా వెంటాడుతూనే ఉంది.ఇంతలోనే విశాఖ, విజయనగరం, కాకినాడ సహా.. పలు ప్రాంతాల్లో వరద బీభత్సం.. తుఫాను వంటివి ఇబ్బందిగా మారాయి. దీంతో తొలి 90 రోజులుకూడా కూటమి సర్కారు విపత్తులతోనే యుద్ధం చేయాల్సి వచ్చింది. ఇప్పటి వరకు చూస్తే.. రెండు కీలక పథకాలను కూడా ప్రభుత్వం ప్రారంభించింది.పెంచిన పింఛన్లను ఇవ్వడం.. అన్న క్యాంటీన్లను ప్రారంభించడం. ఇక, మిగిలిన వాటికి.. రూపకల్పన చేసే దిశలో ఈ చిక్కులు రావడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. తొలి 90 రోజులు కూటమి సర్కారు విపత్తుతోనే యుద్ధం చేయాల్సి వచ్చిందనేది వాస్తవం.4 ఏళ్ల తర్వాత పంచాయితీలకు డబ్బులుఏపీలోని గ్రామ పంచాయతీల్లో పండగ వాతావరణం నెలకొంది. గతానికి భిన్నంగా ఇంకో మాటలో చెప్పాలంటే.. గడిచిన ఐదేళ్ల కాలంలో తొలిసారి పంచాయతీలు.. లక్ష రూపాయలు కళ్ల చూస్తున్నాయి. వాస్తవానికి బ్లీచింగ్ కొనుగోలు చేసేందుకే నిధులు లేక అల్లాడుతున్న పరిస్థితిలో పంచాయతీలు కునారిల్లు తున్నా యి. ఇలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు కొంత మేరకు కోలుకునే పరిస్థితి వచ్చింది. జగన్ పాలన కాలంలో కేంద్రం నుంచి వచ్చిన 600 కోట్ల రూపాయలను దారి మళ్లించారనే అపవాదు ఉంది.దీంతో అప్పటి వరకు అంతో ఇంతో స్వావలంబన సాధించిన పంచాయతీలు.. ఇబ్బందుల్లో కూరుకుపోవడం ప్రారంభమైంది. ఫలితంగా పంచాయతీ సభ్యులు టీ తాగేందుకు కూడా సొంత జేబులో నుంచి రూపాయి తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక, పనుల సంగతి దేవుడెరుగు. మరోవైపు.. సర్పంచులు.. బిక్షాటన చేసుకున్న పరిస్తితి నుంచి.. చిరు వ్యాపారాలు చేసుకుని.. ఓలా డ్రైవర్లుగా పనిచేయాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్నారు. కొందరు జొమాటోలో కూడా పనిచేశారు.గ్రామ పంచాయతీలు ఒక ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొన్నాయి. ఖచ్చితంగా ఇంత కీలక సమయంలో పంచాయతీలు పుంజుకునేలా డిప్యూటీ సీఎం పవన్ వ్యవహరించిన తీరు నభూతో అనే చెప్పాలి. తన సొంత సొమ్ముల నుంచి రూ.4 కోట్లను పంచాయతీలకు రూ.లక్ష చొప్పున ఆయన విరాళంగా అందించారు. ఇది ఒకరకంగా.. వెంటిలేటర్‌పై ఉన్న పంచాయతీలకు ఆక్సిజన్ అందించినట్టు అయింది. చనిపోతున్న వ్యక్తికి ప్రాణం పోసినట్టుగా మారింది.లక్ష రూపాయలు చిన్న మొత్తమే అయినా.. ఇవి ఇప్పుడున్న ఒక కీలక సందర్భంతో పోల్చుకుంటే.. పంచాయతీలకు ప్రాణంతో సమానం. అందుకే.. పంచాయతీల్లో పండగ నెలకొంది. పవన్ కల్యాణ్‌కు పంచాయతీల్లో జేజేలు కొడుతున్నారు. చిన్నపాటి పనులు చేసేందుకు.. సర్పంచులు, సభ్యులు కూడా ఇప్పుడు ఊపిరి పీల్చుకునే అవకాశం ఏర్పడింది. మొత్తంగా చూస్తే.. పవన్-పంచాయతీ- విఔట్ పాలిటిక్స్ అనే మాట జోరుగా వినిపిస్తుండడం గమనార్హం.

# కడప జిల్లా ఎర్ర చందనం స్మగ్లర్ల అడ్డా...



కడప, సెప్టెంబర్ 13, కడప జిల్లాలో మూడు లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతముంది. అందులో రెండు లక్షల హెక్టార్లలో ఎర్ర చందనం విస్తరించి ఉన్నది. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు అత్యంత అరుదైన, విలువైన ఎర్ర చందనం జిల్లా అటవీ విస్తీర్ణంలో మూడువ వంతు విస్తరించి ఉన్నదని. అందులోనూ లంకమల, పాలకొండలు, శేషాచలం అడవులు మూడు అటవీ ప్రాంతాలూ కడప జిల్లాలో ఉన్నాయి. ఇక్కడ దొరికే ఎర్రచందనంపైనే స్మగ్లర్ల కన్ను. ఎంతో మంది అక్రమార్కులు విలువైన ఎర్ర చందనాన్ని ఎత్తుకెళ్లిపోతున్నారు. కడప జిల్లా పోలీస్ శాఖ, అటవీశాఖ సిబ్బంది, విజిలెన్స్ తనిఖీల్లో ప్రతి రోజూ ఎర్ర చందనం అక్రమ రవాణా పట్టుబడుతూనే ఉన్నది. అయినా రోజూ స్మగ్లింగ్ మాత్రం ఆగడం లేదు. స్మగ్లర్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు.విజిలెన్స్ శాఖ అధికారులు జరిపిన తనిఖీల్లో స్మగ్లర్ల ఎత్తుగడలు వెలుగు చూస్తున్నాయి. మూడు నెలల క్రితం పోలీస్ సిబ్బంది ట్రాన్స్‌పోర్ట్ కారులను అద్దెకు తీసుకుని స్మగ్లర్లకు అప్పచెప్పి ఎర్రచందనం రవాణాకు సహకరించిన వైనం బయటపడింది. రెండు నెలల క్రితం అటవీశాఖకు సంబంధించిన కొంత మంది వాచర్లు అటవీ సంపదకు కాపలాగా ఉండాల్సింది పోయి హాయిగా ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తూ దొరికిపోయారు. ఉమ్మడి కడప జిల్లాలోని మైదుకూరు, బద్వేలు, రైల్వే కోడూరు, రాజంపేట ప్రాంతాల్లోని అటవీ భాగంలో ఎర్ర చందనం ఎక్కువగా ఉన్నది. లంకమల, పాలకొండలు, నల్లమల శేషాచలం అడవులు ఇవన్నీ కూడా కడప పరిసర ప్రాంతాలు కావడంతో ఈ నియోజకవర్గాల్లోని పోలీసులు, అటవీశాఖ సిబ్బందికి ఇదే ఆదాయ వనరుగా మారిపోయింది. స్మగ్లర్లతో చేతులు కలిపి హాయిగా అక్రమ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి.కడప జిల్లాలో 9 ఫారెస్ట్ రేంజ్‌లు ఉన్నాయి. కడప, సిద్ధవటం, ఒంటిమిట్ట, బద్వేలు, ప్రొద్దుటూరు, ముద్దనూరు, వనిపెంట, పోరుమామిళ్ల, వేంపల్లెలో ఫారెస్ట్ రేంజ్‌లున్నాయి. ఎర్ర చందనం పరిరక్షణకు ఇద్దరు సబ్ డీఎఫ్‌వోలు ఉంటారు. స్క్వాడ్ డివిజన్ కూడా ఉంటుంది. ఎర్ర చందనాన్ని పరిరక్షించేందుకు 2వందలకు పైగా అటవీ సిబ్బంది పని చేస్తుంటారు. ఇవిగాక 27 బేస్ క్యాంపులున్నాయి. ఒక్కో బేస్ క్యాంపులో ఐదుగురు చొప్పున ప్రొటెక్షన్ వాచర్లు ఉంటారు. వీరంతా ఎర్ర చందనం స్మగ్లింగ్ కాకుండా పెట్రోలింగ్ చేస్తుంటారు. జిల్లాలో మొత్తమ్మీద 9 చెక్ పోస్టులు ఉన్నాయి. అలాగే ఎస్ఈబీ, పోలీస్ శాఖ నిఘా కూడా ఉంటుంది. పగటి పూట బేస్ క్యాంప్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుంది. నైట్ టైం కూడా పెట్రోలింగ్ చేస్తూ ఉంటారు. ఇలా ఎంత గట్టి నిఘా పెట్టినా ఎర్రచందనం స్మగ్లింగ్ మాత్రం ఆగడం లేదు. లంకమల, పాలకొండల్లో ఎంత నిఘా ఉంచినా.. ఎంట్రీ పాయింట్స్ ఎక్కువగా ఉన్నాయని, ఫారెస్ట్ ఏరియాల్లో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తే చాలా హెల్ప్ అవుతుందని చెప్పారు. ఈ ఏడాది రెడ్ శాండల్ ప్రొటెక్షన్ స్కీమ్‌లో కూడా డ్రోన్లను ప్రపోజ్ చేశామన్నారు. డ్రోన్ వాడటం వల్ల ఎంత మంది స్మగ్లర్లు ఉన్నారనేది సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎర్రచందనం రవాణాలో ఫారెస్ట్ సిబ్బంది సహకారం ఉంటే తప్పకుండా చర్యలు తీసుకుంటామని గతంలో కొంత మంది సిబ్బందిపై యాక్షన్ తీసుకున్నట్టు వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించి కడప జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీని అడిగితే.. టాస్క్‌ఫోర్స్ టీం పనిచేస్తుందని చెప్పారు. నిరంతరం దాడులు చేస్తున్నామని, ఫారెస్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎర్రచందనం అక్రమ రవాణాను అరికడతామన్నారు. పాత స్మగ్లర్లపై నిఘా పెట్టామని, జైలుకు వెళ్లి వచ్చిన వారందరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఎర్రచందనం మీద కంటిన్యూగా నిఘా పెట్టి అక్రమ రవాణాలో పోలీసు సిబ్బది పాత్ర ఉన్నట్టు తేలితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడని పెద్దలు ఊరికే చెప్పలేదు.. నిఘా వ్యవస్థలున్నా స్మగ్లింగ్ ఆగడం లేదంటే అందుకు ముమ్మాటికి ఇంటిదొంగల సహకారమన్నది సుస్పష్టం. ఈ నిజాన్ని ఎంత త్వరగా గుర్తించి అందుకు తగ్గ చర్యలు తీసుకుంటే అంత మంచిది. లేదంటే పుష్ప రాజులే రూల్ చేసే ప్రమాదముంది.

# మళ్లీ తమ్మినేనికి పెద్ద పీట...



శ్రీకాకుళం, సెప్టెంబర్ 13, ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి పాలైంది. దీంతో అధినేత జగన్ పార్టీని ప్రక్షాళన చేయాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను మార్చేందుకు నిర్ణయించారు. అయితే ప్రస్తుతం వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడిగా ధర్మాన కృష్ణదాస్ కొనసాగుతున్నారు. ఆయన సారథ్యంలోనే పార్టీ ఎన్నికలకు వెళ్లింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి ఒకేలాంటి ఫలితాలు వచ్చాయి. దాంతో వైసీపీ అధికారంలో కోల్పోవాల్సి వచ్చింది. ఓటమికి గత కారణాలుఅన్వేషిస్తునే తొలుత జిల్లా అధ్యక్షులను మార్చాలనే నిర్ణయానికి వైసీపీ అధినేత జగన్ వచ్చారు. అన్ని జిల్లాల్లో కూడా అధ్యక్షులను మార్చాలని భావిస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి కృష్ణదాసును తప్పించే అవకాశం ఉంది. ఆ స్థానాన్ని మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాంకు కట్టబెడతారన్న ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా తమ్మినేని పనిచేశారు. మళ్లీ ఆయనకు అవకాశం ఇవ్వడం ద్వారా కళింగులకు వైసీపీ పెద్దపీట వేసిందనే సంకేతాలు పంపినట్టు అవుతుందని అధిష్ఠానం భావిస్తోంది. ఈ మార్పు స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీకి ప్లస్ అవుతుందనేది జగన్ ఆలోచన.వైసీపీ అధిష్టానం తీసుకోబోతున్న నిర్ణయాన్ని ముందే పనిగట్టిన కృష్ణదాస్ నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించారు. జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత.. ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసేందుకు కృష్ణదాస్ ఒక్కరే వెళ్లలేదు. తన వెంట మాజీ ఎమ్మెల్యేలు గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, పిరియా సాయిరాజ్, పిరియా విజయ, పేరాడ తిలక్లను తీసుకెళ్లారు. వైసీపీ కీలక నేత సుబ్బారెడ్డిని కూడా ఇలాగే ఎన్నికల తర్వాత ఓసారి కలిసొచ్చారు.ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కృష్ణదాస్ నియోజకవర్గానికి వెళ్లినా స్థానిక నాయకులకు ముందే సమాచారం అందిస్తున్నారు. పర్యటన విజయవంతం చేయాలని కోరుతున్నారు. దీనివల్ల తన నాయకత్వానికి జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తల ఆమోదం ఉందనే సంకేతాలు పంపిస్తున్నారు. అందరూ తన వెనుకే ఉన్నారనే టాక్ బయటకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. జిల్లా అధ్యక్ష పదవిని కాపాడుకునే యత్నాలను దాస్ ముమ్మరం చేశారనే ప్రచారం సాగుతోంది.ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం ఎమ్మెల్యేగానే కాకుండా మంత్రిగా కూడా కొనసాగారు. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో ఇక్కడి పార్టీ వ్యవహారాలను కూడా కృష్ణదాస్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమాలన్నింటినీ ఆయనే చూస్తున్నారు. ఈ నియోజకవర్గం బాధ్యతలు వేరే వాళ్లకు అప్పగిస్తే తమ్ముడు ప్రసాదరావుకు ముప్పు వస్తుందనేది ఆయన భావన. అందుకే ఇక్కడ ఎవరినీ ఇన్వాల్వ్ చేయడంలేదు. శ్రీకాకుళం నియోజకవర్గంలో వైసీపీ తరఫున కొత్త నాయకులు తయారు కాకుండా అన్నదమ్ములిద్దరూ జాగ్రత్త పడుతున్నారు. తమ్మినేని సీతారాం వ్యవహారశైలిలో ఎలాంటి మార్పు కనిపించడంలేదు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రీతిన వ్యవహరించారో అదే పంథా కొనసాగిస్తున్నారు. ఇటీవల బొత్స ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత ఒంటరిగానే కలిశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా తమ్మినేని పేరు ఖరారైందన్న ప్రచారం జరుగుతోంది. అయినా పది మందిని కలుపుకొని వెళ్లే ఆలోచన చేయడం లేదనే ప్రచారం జోరుగా సాగుతోంది.

## అనుమానాస్పస్థితిలో వ్యక్తి మృతి

పుట్టపర్తి,కొత్తచెరువు తహసిల్దార్ కార్యాలయం సమీపంలో అనుమానాస్పస్థితిలో వ్యక్తి మృతి చెందాడు. – వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వద్ద ఉన్న ఆధారాల ప్రకారం మండలంలోని మిర్జాపురం గ్రామానికి చెందిన గంగాద్రి ( 40 )గా గుర్తించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల కిందట మృతి చెంది ఉంటాడని పోలీసుల అనుమానిస్తున్నారు. మృతుని తలపై గాయాలు ఉండడంతో కర్రలతో కొట్టి హత్య చేసి పడేసి వెళ్లినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకి గల కారణాలపై భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

## కేదార్నాథ్ యాత్రలో చిక్కుకున్న విజయనగరం వాసులు

విజయనగరం,భారీ వర్షాలు కారణంగా కేదార్నాథ్ యాత్రలో జిల్లాకు చెందిన నలుగురు యాత్రికులు చికక్కుకున్నారు. సున్నా డిగ్రీ చలి వాతావరణం. భోజనం కూడా లేక బాధపడుతున్నారు. తమతో పాటు ఆంధ్రాకు చెందిన 20 మంది యాత్రికులు ఉన్నారని చెబుతునారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు హెలీకాప్టర్ వస్తుందని చెప్పిన అధికారులు, వాతావరణం అనుకూలించకపోవటంతో మరో రెండు రోజులు ఎక్కడి వారు అక్కడే ఉండవలసి వుందన్న అధికారుల సూచనతో ఆందోళన చెందుతున్నారు.ఎం.పి కలిశెట్ట అప్పలనాయుడు కేంద్ర ఏవియేషన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## గొల్లప్రోలు లో మాజీ ఎమ్మెల్యే వర్మ పర్యటన

పిఠాపురం ,ఏలేరు వరద ముంపు కారణంగా ఇబ్బందులు గురవుతున్న చేనేత కార్మికుల కుటుంబాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్ని విధాలుగా ఆదుకుంటారని ఎవరు అధైర్య పడవద్దని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ చేనేత కార్మికులకు భరోసా కల్పించారు. గొల్లప్రోలు నగరపంచాయతీలో గల ఈబీసీ కాలనీ,మార్కండేయపురం తదితర ప్రాంతాల్లో ఏలేరు వరద నీరు రావడంతో చేనేత మగ్గాలన్నీ దెబ్బతిన్నాయి.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ చేనేత కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి చేనేత మగ్గాల్ని పరిశీలించి,చేనేత కార్మికులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడారు..

## ప్రమాదకరంగా మారిన భవనం

పిఠాపురం,పిఠాపురం పట్టణం శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం పరిధిలో అడ్డూ అదుపూ లేకుండా, సరైన అనుమతులు పొందకుండా, నివాస ప్రాంతంలో ఇష్టానుసారంగా లాడ్జీలు నిర్మించేస్తూ స్థానికులను,ఆలయాలకు వచ్చే భక్తులను తీవ్ర ఇబ్బందులకు,భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం ఎదురుగా ఇరుకుగా ఉండే సందులో 16 గదులతో,మూడు అంతస్తుల్లో లాడ్జి కోసం నిర్మిస్తున్న ఒక భవనం దాని పక్కనే ఉన్న మరో భవనం మీదకి ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది.ఈ భవనం ఎఫెక్ట్ కి ప్రక్క భవనంతో సహా చుట్టుపక్కల ఇళ్ళన్నీ కూడా ఇప్పటికే దెబ్బతినడంతో ఆ ఇళ్ళల్లో నివాసముంటున్న వారంతా కూడా ఆ భవనం ఏ సమయంలో కూలిపోతుందోనని ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటూన్నారు.కొందరైతే వేరేచోటుకు వెళ్ళిపోయి ఏ ఒక్క అధికారీ కూడా కనీసం వచ్చి,చూసిన పాపాన పోలేదంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తెలుస్తోంది.ఆ భవనం విషయమై అధికారులు ఏ విధమైన చర్యలూ తీసుకోకపోవడంతో అధికారులపట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

## పోలవరం డయాఫ్రం దెబ్బతినడం బాధాకరం

విజయవాడ,బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం సమావేశమయ్యారు.పురందేశ్వరి మాట్లాడుతూ దేశం లోనిఅన్ని వర్గాల ప్రజలు మేలు చేయడమే బీజేపీ విధానం. ప్రధాని మోడీ సారధ్యంలో దేశ ప్రజల సంతోషంగా ఉన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డు కు మార్పులు చేర్పులు వంటి అంశాలను ధైర్యంగా మోడీ అమలు చేశారని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధి కి కూడా ప్రాధాన్యత ఇస్తుంది. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదు. అమరావతి రాజధాని అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. 2500కోట్లు నేరుగా నిధులు కూడా గతంలో మంజూరు చేసింది. అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు డిపిఆర్ ఓకే చేశారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారు. అమరావతి ఎపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడా ప్రాధాన్యత ఇచ్చింది. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదు. ఆ స్థలం మార్చాలని కోరినా గత ప్రభుత్వం స్పందించలేదు.పోలవరం విషయంలో తెలిసీ తెలియని పరిస్థితులు కొన్ని ఉత్పన్నం అయ్యాయి. నిర్మాణం అయిన డయా ఫ్రం వాల్ దెబ్బ తినడం బాధాకరం. నీటి నిల్వకు ఆ ప్రాజెక్టు నిలిచే పరిస్థితి లేదు. ఇప్పుడు డయా ఫ్రం వాల్ నిర్మాణానికి 990కోట్లు కేంద్రం ఇస్తుంది. ఏపీ అభివృద్ధి కోసం బీజేపీ వేల కోట్ల నిధులు కేటాయించిందని అన్నారు.కూటమి ప్రభుత్వం సారధ్యంలో అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో టీచర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు అనంతరం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) పురంధేశ్వరికి వినతి పత్రం సమర్పించారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:–సెప్టెంబర్ 13 మానవాళి మనుగడకు మొక్కలే ఆధారమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని డోన్ పట్టణానికి చెందిన ప్రముఖ యోగా గురువు రాం పుల్లయ్య, పారిశ్రామిక వేత్త బైరెడ్డి గంగిరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ శ్రేయోభిలాషులు గోవింద రెడ్డి సహకారంతో స్థానిక నెహ్రూనగర్ కాలనీ నందు గల ప్రభుత్వ పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకి వీరు ముఖ్య అతిథులుగా హాజరై స్ఫూర్తి సభ్యులతో పాఠశాల స్టాఫ్, స్కూల్ పిల్లలతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దాత గోవింద రెడ్డి అందరు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేగు హరినాథ్ సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, నారాయణ స్వామి, సందు దిలీప్, స్కూల్ హెచ్.యం శ్రీనివాసులు, టీచర్లు శ్రీదేవి, రహ్మతుల్లా, ఆలా. గోవింద రెడ్డి, ప్రకృతి ప్రేమికులు నారాయణ రెడ్డి, సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ, నారాయణ స్కూల్ నాగరాజు, మాకం బాలు తదితరులు పాల్గొన్నారు.

## మెయింటెనెన్స్ కారణంగా...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:– సెప్టెంబర్ 13 రెండవ శనివారం కారణంగా ప్యాపిలి 33 కెవి ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ కారణంగా యు కొత్తపల్లి సబ్ స్టేషన్ మరియు దేవరకొండ సబ్ స్టేషన్ లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు కరెంటు నిలిపివేయడం జరుగుతుంది. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామల రైతులకు ఇచ్చే కరెంటు తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు మరియు మధ్యాహ్నం ఒక గంట నుంచి ఐదు గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే 33 కెవి మల్కాపురం ఫీడర్ లైన్ మరమ్మతుల చేత మల్కాపురం సబ్ స్టేషన్, రంగాపురం సబ్ స్టేషన్ మరియు గుటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు.

## శ్రీకృష్ణ జువెలర్స్ సేల్స్ అండ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

విభారే న్యూస్. సెప్టెంబర్ 13కర్నూలు ప్రతినిధిస్థానిక ఆర్ఎస్ రోడ్డు లోని మౌర్య ఇన్ లో శుక్రవారం శ్రీకృష్ణ జువెలర్స్ సేల్స్ అండ్ ఎగ్జిబిషన్ ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ కర్నూల్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని పారిశ్రామిక వాడ ఓర్వకలకు అనుసంధానం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుందన్నారు. దీంతో కర్నూల్ నగరం మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. లేటెస్ట్ డిజైన్ తో అదిరిపోయే కలెక్షన్లతో శ్రీకృష్ణ జువెలర్స్ లో బంగారు ఆభరణాలు, వజ్రాల అమ్మకాలు మరియు ప్రదర్శన మూడు రోజులపాటు జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే హైదరాబాదు విశాఖపట్నంలో శ్రీకృష్ణ జ్యువెలర్స్ షోరూమ్స్ ప్రారంభించారని, అక్కడ కస్టమర్ల ఆదరణ బాగా పెరిగిందని, నగరంలో కూడా శ్రీకృష్ణ జూలర్స్ షోరూమ్ లో ప్రారంభించాలని నిర్వాహకులను ఎంపీ నాగరాజు కోరారు. శ్రీకృష్ణ జ్యువెలర్స్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ జె వి రావు మాట్లాడుతూ హైదరాబాదు బంజారాహిల్స్ లో శ్రీకృష్ణ జ్యువెలర్స్ షోరూం, ఫ్యాక్టరీ ప్రారంభించి 70 ఏళ్లు పూర్తయిందని, అప్పటినుంచి కస్టమర్ల ఆదరణ ఏమాత్రం తగ్గలేదన్నారు. డైమండ్స్, బంగారు ఆభరణాలలో అదిరిపోయే కలెక్షన్స్ ఉన్నాయని, ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణ జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ అశ్వక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువులు-వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత తోడేండ్ల పల్లెలో రైతు సదస్సులు పాల్గొన్న వినూత్న ఆగ్రోటెక్ ప్రతినిధులు





ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 13 విభారె న్యూస్ :–ప్రస్తుత వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తోడేళ్ల పల్లె గ్రామంలో సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు చేపట్టవలసిన జాగ్రత్తలు, సూచనలపై రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్ తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్, మస్తాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమంలో వారు నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరుగుతుందన్నారు. వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వలన భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవులు పై పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు. తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకొని భూమికి ఉన్న సహజ గుణాలు మరియు భూ ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షీనిస్తుందన్నారు. తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమైన భారం కూడా పడుతుందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. సేంద్రియ జీవన ఎరువులైన"యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్,జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ ఎ, టర్బో ఎ, కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ ఎ, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%+ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ (కే ఎం ఎస్–22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు అధిక దిగుబడులు ఇవ్వడంతో పాటు ఎక్కువ లాభాలు రైతులు పొందుతారన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు. రైతు సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ గణపతి దగ్గర అన్న ప్రసాద వితరణ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత. కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు







విభారే న్యూస్ సెప్టెంబర్ 13 కర్నూల్ ప్రతినిధి కర్నూల్ కలెక్టర్ కాంప్లెక్స్ లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతి విగ్రహానికి పాణ్యం శాసనసభ్యురాలు గౌర్ చరిత మరియు కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తి పాటి నాగరాజు పాల్గొని విశేష పూజలు సలిపి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న వితరణ ప్రసాద కార్యక్రమానికి హాజరైన వందలాది భక్తులను చూసి ఆశ్చర్య చికితలయ్యారు నిరంతరంగా విగ్రహ ప్రతిష్టాపక నాటినుండి నేటి వరకు రెండు పూటలా అల్పాహారంతో పాటు మధ్యాహ్నం వందలాది మందికి అన్న వితరణ ప్రసాదం ఏర్పాటు చేయడం అంటే ఆశమాసి విషయం కాదని శాసనసభ్యురాలు చరిత అన్నారు. నిరంతరంగా అన్న ప్రసాద వితరణ చేయడం ఎంతో సాహసోపేతమైన కార్యక్రమమనీ పాణ్యం శాసన సభ్యురాలు గౌరవ చరిత అన్నారు. ఇదంతా పాత్రికేయ మిత్రులంతా సంఘటితంగా కావడం వల్లే సాధ్యమైందని అన్నారు.ముఖ్యంగా మానసికంగా ఎంతో శ్రమిస్తున్న పాత్రికేయ సోదరులు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఆధ్యాత్మిక ఆనందం పొందడం అభినందనీయమని అన్నారు. అలాగే సమాజంలో జరిగే వినాయక ఉత్సవాల్లో కొద్ది రోజులు అన్న వితరణ కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేస్తుంటారు .కానీ పాత్రికేయగణపతి ఆర్గనై?జింగ్ కమిటీ అల్పాహారంతో పాటు మధ్యాహ్నం అన్న వితరణ ప్రసాద కార్యక్రమాన్ని వందలాది మందికి కల్పించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఎందుకంటే ప్రసాద వితరణ అంటే ఎంతో మంది రావడం జరుగుతుంది వారందరినీ సంతృప్తి పరచడం అంటే ఆశామసి విషయం కాదని చరిత అన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్థిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాల్లో జర్నలిస్టులు తలమునకులైనప్పటికీ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం నాకు ఎంతోఆనందం వుందాన్నారు ముఖ్యంగా ఇంతమంది భక్తులకు అన్న వితరణ చేయడం చూసి మాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అలాగే స్వామివారి విగ్రహానికి విశేష పూజలు చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు రాబోయే రోజుల్లో పాత్రికేయ మిత్రులకు నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. అనంతరం మీడియా సెంటర్ దగ్గర మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎంపీ మరియు శాసనసభ్యులు మాట్లాడుతూ మొక్కలు నాటడం కాదు వాటిని సంరక్షించుకోవడం బాధ్యతగా ఆర్గనైజింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాత్రికే యగణపతి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మరియు ఆహ్వాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు సమాజాన్ని కాపాడండి బిందు మాధవ్ ఎస్పి.... కర్నూల్ నేడు పాత్రికేయ గణపతి విగ్రహాన్ని దర్శించి పూజలు చేసిన అనంతరం ఆ ప్రాంగణంలో జర్నలిస్టుల కోరిక మేరకు కర్నూలు జిల్లా పోలీసు సూపరింటెంట్ బిందు మాధవ్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు .మొక్కలు నాటండి సమాజాన్ని కాపాడండి అంటూ ఆయన పాత్రికేయులకు సూచించారు. ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై వుందాన్నారు. ఈ కార్యక్రమంలో మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి మరో సర్కిల్ ఇన్స్పెక్టర్ గౌస్ మరియు పాత్రికేయ గణపతి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : సిఐటియు





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:–సెప్టెంబర్ 13 డ్రైవర్ల జీవితాలతో చెలగాటం ఆడే భారత న్యాయ సంహిత చట్టం సెక్షన్ (1)(2) లను రద్దు చేయాలని,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సెప్టెంబర్ 28 29 30 వ తేదీలలో నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగే ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మోటార్ వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఎల్లయ్య, సహాయ కార్యదర్శి టి.శివరాం, ఉపాధ్యక్షులు ఏవి.భాస్కర్ రెడ్డి,సిఐటియు మండల అధ్యక్షులు పి. రామాంజనేయులు రవాణా రంగ కార్మికులకు పిలుపునిచ్చారు.స్థానిక కొండపేటలోని మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. కామ్రేడ్"ఏచూరి కి ఘన నివాళులుముందుగా శ్రమజీవుల అరుణ తార,దేశం గర్వించదగ్గ నేత,సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్" సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేసిన దాఖలాలు లేవని,రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేయడం లేదని,కేరళ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డు తరహాలో ప్రతి రాష్ట్రం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని,డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రతి 50 కిలోమీటర్లకు విశ్రాంతి తీసుకోవడం కోసం విశ్రాంతి భవనాలను ఏర్పాటు చేయాలని,డ్రైవర్లకు కనీస వేతనం అమలయ్యేలా ప్రభుత్వం యజమానులపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేనియెడల రాబోవు కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయ ం,కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించడానికి సిద్ధం కావాలని,కార్మికుల జీవితాలతో చెలగాట మాడే ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని,గతంలో రైతుల పోరాటం ఏ విధమైన ఉధృతికి దారి తీసిందో ఆస్ఫూర్తితో పోరాటాలు సాగించాలని,దేశానికి అన్నం పెట్టే రైతన్న దేశానికి వెన్నెముక లాగా ప్రతి వస్తువు ప్రజలకు చేరాలంటే డ్రైవర్ కూడా అంతే ముఖ్యమని,ప్రభుత్వాలు మనుగడ సాగించడానికి కావలసిన ఆర్థిక వనరులు సింహభాగం రవాణా రంగం నుండే సమకూరుతున్నాయని, ఇటువంటి రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తే ప్రభుత్వాలు పాలన సాగించడం కష్టమవుతుందని,డ్రైవర్లు అంత ఏకమై ఆందోళనల కు పూనుకుంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఏర్పడుతుందని, ప్రభుత్వం పునరాలోచించుకోవాలని హెచ్చరించారు భారత న్యాయ సంహిత చట్టం 106(1),2 లను రద్దు చేసేంతవరకు భవిష్యత్ కార్యాచరణ కొరకు ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాలలో సెప్టెంబర్ 28 29 30వ తేదీలలో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర సదస్సులో తీసుకునే నిర్ణయాల్లో రవాణా రంగ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి ఎస్.సుబ్బారెడ్డి,లారీ మెకానిక్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎలక్ట్రీషన్ రంగడు,అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.కె.హుస్సేన్,లింగం,కమిటీ సభ్యులు మాసం భాష,గౌస్, ప్రైవేట్ స్కూల్ బస్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.మద్దిలేటి,నాయకులు నూర్ భాషా,గోపాల్,ఖాసీం యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, నాగేశ్వరరావు,మహేష్, మద్దయ్య,రాంబాబు,శేఖర్, తిమ్మయ్య,రామకృష్ణ,సూరన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190